


పంచె కట్టి తలకు రుమాలు చుట్టి, నల్లని కోటును ధరించి, కల్లుతాగి కథను చెప్తారు: మొదటిగా పాడే మేలుకొలుపు గేయాన్ని చూడండి —

మేలుకొనవే రామతల్లి
మేలుకొనవే ఆదిభవానీ
అక్కడాన అంగిరుసులు
నందివరస జపము చేత్తురు
పూలుతెత్తురు నీకుపూజ చేత్తురు
కన్ని జరకలు కారుకోల్లు
కలిసి మెలిసి మేపులాడెను
పీడకలండెటి ఒక యాలలమ్మ
ఆరగించేటి ఒక యాలలమ్మ
మేపులందెటి ఒక జాములమ్మ
మేకవన్నెల చీరగట్టి
డేగవన్నెల రవిక తొడిగి
మేకవన్నెల మెరుపే మెరిసి
మన సరివారి జగమందు
యాసురుడు పెట్టినమ్మ యీఖూది
లింగాలు పెట్టినాను జంగాలు పల్లిలో
సింగార మయ్యెనమ్మ యీఖూది

ఇంకా ఆ దేవతలకు ఎలాపూజ జరుగుతుందో ఆమెకు ఏమి యిష్టమో, తెలిపే గేయం –

ఆదిలచ్చిదేవి సల్లాపురమ్మ
అపరంజి కుందనమె బంగారిబొమ్మ
సినసిన్న తలుపులు తీసి కొల్లెసిన
దేవరమ్మ
అమ్మ నీసొమ్మంత దోచిందెవరమ్మ
యాపమాని చెట్టుమీద నీవుంటివమ్మ
పొట్టేల్ను బానలు తెప్పించు కొంటివమ్మ
పగవారి దండులో నీ కత్తి మెరసితేనమ్మ
పగవాని గుండె జలు జల్లు మనునమ్మ

పెద్దమ్మస్వామికి 'ఎనుబోతు'ను బలి ఇస్తారు. 'జాతర' చేయటం తెలుగుదేశంలో ఇప్పటికీ ఉంది. ఎనుపోతుకు సంబంధించిన కథలు అనేకం. అలాంటి పోతును ఎలా పెద్దమ్మకు గుడికి తెస్తున్నారో ఆసాది వాండ్లు ఆపోతును కొట్టుతూ, ఎగిరి గంతులు వేస్తూ, పాడే గేయం —

మల్లెల మల్లేలా యెనుపోతు
వీరమల్లె తెవులు
కారమల్లె తెవులె యెనుపోతు
కాల్లు ఏని కొన్నా
చెవులు సన్నాలమ్మ
యిది చెట్టువారి పోతు
బిగువులు కొంచెలా యిది
బీము దొడ్డి వారిది
అడుగు సన్నాలమ్మ
యిది అలివిగాని పోతు
పోతునైన పుట్టే తపుడు
పోతుకు రాసిన బమ్మరాతనే
మూడు తిరసము తిచ్చి
అమ్మకు తెచ్చిం దెనుపోతు
పెద్ద పెద్దమ్మకు తెచ్చిందెనుపోతు

## ఉరుముల నృత్యం

ఉరుములాంటి ధ్వనుల్ని పుట్టించే వాద్యం 'ఉరుము'. కంచుతో చేయబడి వుంటుంది. ఎక్కువగా వంశ పారంపర్యంగా, కులవృత్తిపరంగానో ఈ నృత్యం వుంటోంది. వీరి అడుగులు, వాద్యానుగుణంగా వుంటాయి. ఐదారు మంది కలిసి వలయాకారంగా తిరుగుతూ నృత్యం చేస్తారు. వీరి నృత్యం చూస్తుంటే ఆ వాద్యపు విడుపులు వింటూంటే మనం కూడా ఎగిరి గంతు లేయాలనిపిస్తుంది. ప్రత్యక్ష అనుభవమే దీనికి తార్కాణం. వీరు రాయలసీమలో ఎక్కువగా ఉన్నారు. గంగమ్మస్వామికథ, కదిరి నరసింహస్వామి కథను వీరు నృత్యంద్వారా, గేయాలద్వారా తెలియ జేస్తారు. అనేక మేలుకొలుపు గేయాలు ప్రతి మంగళవారం గంగమ్మస్వామి దేవాలయాల్లో పాడుతున్నారు. ఇలాంటి పాటలు ఎన్నో వాళ్ళ నోళ్ళలో దాగి వున్నాయి. కొన్ని చదవండి –

## మేలుకొలుపుపాట

పరాకు పరాకు యచ్చరికి పరాకు
మనవాలకించు మందన పుడితిపమ్మ
మాయకారిగంగ
దొడ్డన పుడితివమ్మ దొన కొండగంగ
తేనె కొండాలవంటి తెప్పల్లసరిజోడు
నూనె కుండాలవంటి నురుగుల్లగంగవో
మాయముచ్చలగంగ పాలకొండాలపంటి
పారాడె గంగ
మాత లోక జగదాంబ యాటబోతినంటివి
తోటబోతినంటిని, సప్పేడు సముద్రాల
తానానికి పాతానంటివో
మరచి నిదరబోతినంటివి
కత్తార చేతబటితివి

[28 వ పేజీలో]